ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక
www.epaper.nijamnews.in

# నిజం
చెప్తుతాం

సంచిక : 01 సంపుటి : 77 ఎడిటర్ : క్రాంతి కుమార్ 05 - 12 - 2024 గురువారం 4 పేజీలు వెల : 4/-

# అత్యల్ప స్థాయికి జనాభా వృద్ధి రేటు

## పెరుగుతున్న వయో వృద్ధుల సంఖ్య : సిఎం చంద్రబాబు



**అమరావతి ( నిజం న్యూస్ ) :** జనాభా వృద్ధిలో జపాన్, చైనా, ఆస్ట్రేలియా వంటి దేశాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. 2021లో రాష్ట్రంలో జనాభా వృద్ధి రేటు అత్యల్ప స్థాయి 3.5 శాతానికి పడిపోయిందన్నారు. జాతీయ సగటుతో పోలిస్తే మూడవ వంతుకు పడిపోయిందని తెలిపారు. ఇతరులపై ఆధారపడి జీవిస్తున్న వారు 49.10 శాతం ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో 14 ఏళ్లలోపు చిన్నారులు 20.51 శాతం, 15 నుంచి 59 ఏళ్లలోపు వారు 67.10 శాతం, 60 ఏళ్లు అంత కంటే ఎక్కువ వయసున్నవారు 12.40 శాతంగా ఉందన్నారు. వయోవృద్ధుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని చెప్పారు. 2020కు సంతానోత్పత్తి రేటు జాతీయ సగటు 2.0 ఉంటే ఏపి సగటు 1.5 మాత్రమే ఉందన్నారు. జాతీయ స్థాయి కంటే జననాల రేటు గణనీయంగా తగ్గిందన్నారు. జాతీయ సగటు ఆయుర్ధాయం 69 ఏళ్లు ఉంటే రాష్ట్రంలో 70 ఏళ్లుగా ఉందని చెప్పారు. ప్రతి వెయ్యి మంది శిశు జననాలకు ఐఎంఆర్ దేశంలో 28 ఉంటే, రాష్ట్రంలో 24 మాత్రమేనన్నారు.

### కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టుగా పథకాలు

ప్రతి కుటుంబానికీ ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సిఎం ఆదేశించారు. కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని, కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టుగా ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికం లేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. పిపిపి మోడ్‌లో మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికం లేని రాష్ట్రంగా ఏపి అవతరిస్తుందని చెప్పారు. పి-4 ప్రాజెక్టుకు అమరావతి నిర్మాణం ఒక ఉదాహరణ అన్నారు. పిఎం సూర్య ఘర్‌తో ప్రతి ఇంటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో సిఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రిని కలిసిన నాబార్డు ఛైర్మన్

వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమితో మరింత మెరుగుపరిచేందుకు పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఉండవల్లి నివాసంలో సిఎం చంద్రబాబుతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. వ్యవసా యం, గ్రామీణాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్యరంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి ఆర్ఐడిఎఫ్ కింద అందించే అదనపు కేటాయిం పులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మత్స్య రంగాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కోసం ఎఫ్ఐడిఎఫ్ పథకంలో మంజూరైన రూ.450 కోట్ల వినియోగంపైనా సమావేశంలో చర్చ జరిగింది. అమరావతిలో నాబార్డు ఐకానిక్ భవనాన్ని ఏడాదిన్నరలోనే పూర్తి చేస్తామని షాజీ హామీ ఇచ్చారు.

# పీఎస్ఎల్వీ సి-59 ప్రయోగం వాయిదా




**శ్రీహరికోట ( నిజం న్యూస్ ) :** ఇవాళ సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. కాగా ఈ ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్టుగా ఇస్రో ప్రకటించింది. ప్రతికూల వాతావరణం కారణంగా రాకెట్ ప్రయోగాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్టుగా తెలిపింది. ఈ తరహా ప్రాజెక్టును ఇస్రో తొలిసారిగి ప్రయోగించనుంది. తాత్కాలికంగా ఈ రాకెట్ లాంచ్ కి బ్రేక్ పడటంతో గురువారం సాయంత్రం 4:12 నిమిషాలకు తిరిగి ప్రయోగించనున్నట్టు ఇస్రో తెలిపింది. ఈ రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోబా-3 మిషన్ ను ప్రయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించనున్నారు. వీటిని ఒకే కక్ష్యలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని విదేశీ ఉపగ్రహాలను మన ద్వారా ప్రయోగించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో విహరిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.



# సంభాల్ పర్యటనను అడ్డుకోవడం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే

**సంభాల్ ( నిజం న్యూస్ ) :** సంభాల్ హింసాకాండ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న తన కాన్వాయ్‌ను ఘజియాపూర్ సరిహద్దుల్లోనే ఉత్తరప్రదేశ్ పోలీసులు అడ్డుకోవడాన్ని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిలదీశారు. బాధిత ప్రజలను కలుసుకోకుండా అడ్డుకోవడం రాజ్యాంగం తనకు కల్పించిన హక్కును తోసిపుచ్చడమేనని అన్నారు. తన కాన్వాయ్‌ను వదిలిపెట్టి ఒంటరిగా పోలీసులతో కలిసి వెళ్లేందుకు కూడా సిద్ధపడ్డానని, అయితే తన మాటను లెక్కచేయకుండా కొద్దిరోజుల తర్వాత రావాలని అధికారులు చెప్పినట్టు తెలిపారు. "మేము సంభాల్ వెళ్లేందుకు ప్రయత్నించాం. పోలీసులు నిరాకరిస్తూ మమ్మల్ని ముందుకు వెళ్లనీయలేదు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా బాధితులను కలుసుకునేందుకు వెళ్లే హక్కు నాకు ఉంది. కానీ వాళ్లు నన్ను ఆపేశారు. నేను ఒంటరిగా పోలీసులతో వెళ్లేందుకు సిద్ధపడ్డా. అందుకు కూడా అధికారులు ఒప్పుకోలేదు. కొద్ది రోజుల తర్వాత వస్తే అప్పుడు అనుమతిస్తామని చెప్పారు. ఇది ఎల్ఓపీ, రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకం. మేము కేవలం సంభాల్ వెళ్లి అక్కడ ఏమి జరిగిందో చూడాలనుకుంటున్నాం. ప్రజలను కలుస్తాం. నాకున్న రాజ్యాంగ హక్కును కూడా తోసిపుచ్చుతున్నారు. ఇదీ మన నవీన భారతం, రాజ్యాంగానికి చరమగీతం పాడే ఇండియా, అబేంద్కర్ రాజ్యాంగానికి చెల్లుచీటీ చెప్పే ఇండియా. మా పోరాటం కొనసాగుతుంది" అని ఘజియాబాద్ సరిహద్దుల్లో రాహుల్ మాట్లాడుతూ అన్నారు.

### రాహుల్‌కు ఆ హక్కుంది: ప్రియాంక

కాగా, హింసాకాండ బాధితులను పరామర్శించే హక్కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్‌కు ఉందని ఆయన సోదరి, వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ అన్నారు. "సంభాల్‌లో రాహుల్‌ను అడ్డుకోవడం సరికాదు. బాధితులను కలుసుకునే రాజ్యాంగ హక్కు ఆయనకు ఉంది. యూపీ పోలీసులతో ఒంటరిగా వెళ్తానని కూడా ఆయన చెప్పారు. అందుకు కూడా వాళ్లు ఒప్పుకోలేదు. పోలీసుల దగ్గర సమాధానం లేదు. ఈమాత్రం విషయాన్ని కూడా చక్కదిద్దలేని పరిస్థితి ఉత్తరప్రదేశ్‌లో ఉండొచ్చు. శాంతి భద్రతల విషయంలో వట్టువిడువలు లేని ధోరణలో వారెందుకు మాట్లాడుతున్నారు?" అని ప్రియాంక ప్రశ్నించారు.

# గ్రామీణాభివృద్ధికి నాబార్డు కృషి : అచ్చెన్న



**అమరావతి ( నిజం న్యూస్ ) :** గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా రుణ ప్రణాళిక, పర్యవేక్షణ, అభివృద్ధి, వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి రాష్ట్రాభివృద్ధికి నాబార్డు తనవంతు కృషి చేస్తోందని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజయవాడలో నాబార్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, నాబార్డు ఛైర్మన్ షాజీ కెవిలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.45 వేలకోట్లు కేటాయించామన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డు శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించామని, దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని రకాల సదుపాయాలతో ఐకానిక్‌లా నిర్మిస్తామని చెప్పారు. కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం తీసుకొస్తున్నామన్నారు. మత్స్యరంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. డ్రోన్‌తో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ%% నాబార్డు సాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. బ్యాంకింగ్ నెట్‌వర్క్‌ను భలోపేతం చేయడానికి, సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. నాబార్డు ఛైర్మన్ షాజీ కెవి మాట్లాడుతూ నాబార్డు శాఖలు, కార్యనిర్వాహక ఏజెన్సీలతో నిరంతరం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. నాబార్డు ఆర్థిక సహకారం అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ప్రాంతీయ కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ ఎంఆర్ గోపాల్, స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, ప్రభుత్వ కార్యదర్శి రెనార్డ్ రోస్, రిజర్వ్ బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం : షర్మిల

అదానీతో ఒప్పందాన్ని సీఎం రద్దు చేయాలి
వైఫల్యాన్ని ప్రశ్నిస్తే .. పర్సనల్ ఎలా అవుతుంది
బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు
విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల



**విజయవాడ ( నిజం న్యూస్ ) :** అదానీ ముడుపుల వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై రేపు ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 4వ పేజీలో

# ప్రభుత్వంపై పోరుబాట : వైఎస్ జగన్



**అమరావతి ( నిజం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా ప్రజల్లో ఎన్నడూ చూడని వ్యతిరేకత కనిపిస్తోందని వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు చేసిన సూపర్ సిక్స్ వాగ్దానాలు గాలికి ఎగిరిపోయాయని చెప్పారు. అన్ని జిల్లాల వైసిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నీరుగారిపోయాయని, నానాటికీ అవి దిగజారిపోతున్నాయని ఆరోపించారు. వైసిపి శ్రేణులు ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు, ధాన్యం సేకరణలో దళారుల రాజ్యం, 2వ పేజీలో

# సిఎం పీఠం దేవంద్ర ఫడ్నవీస్ దే

**ముంబయి ( నిజం న్యూస్ ) :** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపిక నేడు ఒక కొలిక్కి వచ్చింది.. నేడు జరిగిన బిజెపి శాసనసభ పక్ష సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్ ను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అలాగే రేపు ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని బిజెపి కోర్ కమిటీ ప్రకటించింది.. ముంబయి అజాద్ మైదానంలో రేపు జరిగే కార్యక్రమంలో దేవంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, ఎన్సీపి నేత అజిత్ పవార్, శివసేన అధినేత ఏకనాథ్ షిండే లు ఉప ముఖ్యమంత్రులుగా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.. ముఖ్యమంత్రి అభ్యర్థి తేలిపోవడంతో ప్రమాణ స్వీకారానికి బిజెపి కూటమి నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.





# కాకినాడలో ప్లాస్టిక్ సర్జరీ వైద్య సదస్సు

**కాకినాడ, డిసెంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** కాకినాడలో అసోసియేషన్ ఆఫ్ ప్లాస్టిక్ రీకన్స్ట్రక్టివ్ అండ్ ఎస్తెటిక్ సర్జన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు 21వ యాన్యువల్ వైద్య సదస్సు నిర్వహించినట్లు జిజే సూపరెంటెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి తెలిపారు. బుధవారం కాకినాడ జిజిహెచ్ లోని కమిటీ హాల్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమాజంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 5 6 7 తేదీల్లో ప్లాస్టిక్ సర్జరీ వైద్యం పై నూతన పోకడలపై వైద్యులు వైద్య విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు అన్నారు. గురువారం జిజిహెచ్ లో వర్క్ షాప్ నిర్వహిస్తారని 6 7 తేదీల్లో స్థానిక ఫ్యాబ్రిన్ కన్వెన్షన్ హాల్ నందు వైద్య సదస్సులు నిర్వహిస్తారన్నారు ఈ వైద్య సదస్సులకు దేశవ్యాప్తంగా 12 మంది నిపుణులు హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని అందిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు డాక్టర్ డివి కృష్ణారావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ బి రత్న భూషణ్ పాటర్న్ డాక్టర్ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆరోగ్య నివేదికలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, డిసెంబరు 4 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :** శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసే పోలీసులు సోదరులందరికీ తన వంతు సేవగా మాస్టర్ హెల్త్ చెకప్ చేయించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పోలీసుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ డైరెక్టర్ వద్ద మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర సొంత నిధులు వెచ్చించి పోలీసు అధికారులు సిబ్బందికి వైద్య పరీక్షలు చేయించారు. రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు ఈసీజీ, బీపీ ఇతర ఆరోగ్య పరీక్షలు చేయించారు. అందుకు సంబంధించిన పోలీస్ సోదరుల ఆరోగ్య పరిస్థితి రిపోర్టులు వచ్చాయి వాటిని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి సమక్షంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమని పోలీసు అధికారు లు అన్నారు. ఎస్పీ మాధవరెడ్డి అడిషనల్ ఎస్ దిలీప్ కిరణ్ ఏ ఎస్ పి అంకిత పురాణ పాల్గొన్నారు.

# కాకినాడ ఎన్ ఎఫ్ సి ఎల్ రోడ్ లో గల జిల్లా క్రీడా మైదానంలో నారాయణ స్కూల్స్ కాకినాడ జోన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి




**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 4 :** కాకినాడ ఎన్.ఎఫ్.సి.ఎల్.రోడ్లో గల జిల్లా క్రీడామండలి మైదానంలో నారాయణ స్కూల్స్ కాకినాడ జోన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి నారాయణ స్కూల్స్ ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు అధ్యక్షత వహించి నారాయణ స్కూల్స్ జెండాను, జాతీయ జెండాను ఎగురవేసారు. స్కూల్ విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిధులు , నారాయణ ఇ ఛాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ అర్చన , జోనల్ కో ఆర్డినేటర్ రామ తులసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు క్రీడా జ్యోతిని తీసుకురాగా క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు., పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞను చేయించారు. ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి రంగురంగుల బెలూన్స్ ను గాలిలోకి విడిచి పెట్టారు. ఈసందర్భంగా ముఖ్య అతిధి రాఘవేంద్రరావు మాట్లాడుతూ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించేందుకు పోటీపడే నారాయణ విద్యాసంస్థలు చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు హూప్ పాసింగ్ విత్ కోన్, కోన్ అప్ అండ్ డౌన్ రిలే, క్రాస్ ది రివర్ ,పాసింగ్ ద బాల్ ,డార్జ్ బాల్ ,హడిల్స్ రేస్ పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు ,అతిధులు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ జోనల్ కో-ఆర్డినేటర్స్ రామ తులసి, సఫూర, ప్రియ ,నారాయణ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ షర్మిల, కవిత, రవికిషోర్, , క్లస్టర్ ప్రిన్సిపల్ చక్రధర్,కాకినాడ జోన్ నారాయణ స్కూల్స్ పి.ఇ.టి.లు ,స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాసనాలు ఆచరించడం శారీరకంగా దృఢంగా ఉంటాం : కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**గూడెం కొత్త వీధి మండల ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిసెంబరు 4 :** యోగాసనాలు ఆచరించడం వలన మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక గురుకులం పాఠశాలలో యోగా గురు పతంజిలి శ్రీనివాస్ నిర్వహించిన యోగా శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాదులను నివారిస్తుందని పేర్కొన్నారు. యోగా హుకుంపేట,పాడేరు, జి.మాడుగుల మండలల్లో యోగా శిక్షణ కార్యక్రమాలు ముందుగా నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో నిర్వహిస్తామన్నారు. యోగా ప్రాణయామం, జ్ఞాన ముద్ర, సూర్యముద్రా ఆసనాల ఆచరిస్తే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఆచరించడం వలన ఒత్తిడి తగ్గుతుందన్నారు. యోగాసనాలు యోగా చేయడం వలన మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటామని అన్నారు. యోగా గురు ప్రణవ సంకల్ప యోగా సమితి వ్యస్థాపకలు, పఠంజిలి శ్రీనివాస్ ముందుగా విద్యార్ధులతో సూర్యనమస్కారాలు, పశ్చిమోత్తాసనం, సర్వాంగాసనం, హలాసనం, చక్రాసనాలను చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాయామ విద్యార్ధులు ధ్యాన యోగా శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. యోగాసనాలు అభ్యసన వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. నీటి ధర్మం, ఆహార ధర్మాలు యోగాసనాలు విద్యార్ధులకు నేర్పిస్తమాన్నరు. ఆసనాలు నేర్చుకున్న విద్యార్ధులు చలాకీగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు

# కోడాపల్లి గ్రామంలో గ్యాస్ లీక్ ఘటనలో బాధితులకు పరామర్శించి అధిక సహాయం

## అరుకు నియోజవర్గ జనసేన ఇన్చార్జి గంగులయ్య

**పాడేరు ( నిజం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం జి. మాడుగుల మండలం, కోడాపల్లి గ్రామంలో గ్యాస్ లీక్ ఘటనలో సోమెలి.సింహాచలం, సోమెలి.భాస్కర్,కుటుంబాన్ని, జనసేన పార్టీ వీరమహిళ సోమెలి.మాయావతి చొరవతో ఓదార్చి,వంట సామగ్రి దుపట్లు, వస్త్రాలు నిత్యావసర వస్తువులు అవసరం అయినటువంటి సామగ్రి అందించి మానవత్వం చాటుకున్న జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య లి అనంతరం ఉన్నత అధికారులకు తెలిపి వాళ్లకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.. అనంతరం గంగులయ్య ప్రసంగిస్తూ గ్యాస్ ఫైర్ అయిన సందర్భంలో రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోయి పూర్తిగా నిరస్సరాయులయ్యి,ఈ రోజు అనాథలుగా రోడ్డుమీద ఉన్న ఈ కుటుంబాలని ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి మేము కచ్చితంగా తొడుగా ఉంటాం అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తాం అని అన్నారు... వాళ్ళకి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అని ఈ సందర్భంగా తెలియజేశారు... కష్టాల్లో ఉన్న వాళ్లకు ఓదార్చుడానికి వచ్చాం.. ఆ ఓదార్పు అనేది వాళ్లకు మనోధైర్యం కల్పించడానికి, వాళ్ళు పునర్జీవనం ఏర్పాటు చేసుకునేలా, నష్టాన్ని తొలగించుకునేలా, వాళ్ళకు ఆత్మ సంకల్పం కలిగేలా, మనోధైర్యం కలిగేలా,భగవంతుడు ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని, భవిష్యత్తులో ఎవరికి ఇటువంటి నష్టం జరగకుండా ఉండాలని ఆ భగవంతుడిని కోరుచున్నాము అని అన్నారు... అలాగే కట్టుబట్టలతో వాళ్ళు భాద పడేది చూస్తుంటే మనసుకి చాలా చాలా భాదని కలిగించిందని అన్నారు... తినడానికి తిండి లేకుండా కట్టుబట్టలతో వాళ్ళు భాద పడుతుంటే చూడలేకపోతున్నానాని భాధని వ్యక్తం చేశారు... వాళ్లకు జనసేన పార్టీ తరపున మాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు... భవిష్యత్తు లో వాళ్లకు రవలసినటువంటి అన్ని రాయితీలు, ఇళ్లు దగ్గర నుండి అన్ని రకాల రాయితీలు అందించేలా మేము కృషి చేస్తాం అని తెలియజేశారు... అనంతరం కోడాపల్లి గ్రామంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు సందర్శించి,మెడికల్ క్యాంప్ ద్వారా జరుగుతున్నటువంటి కార్యక్రమాలు పరిశలించడం జరిగింది...పేషెంట్లకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ ఈ మెడికల్ క్యాంప్ వైద్య








సిబ్బందికి అభినందనలు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐటీ ఇంచార్జ్ సాలేబు. అశోక్. ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, పాడేరు మండల నాయకులు కుంచె. దేవేంద్ర ప్రసాద్, రమేష్, బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శబరిమలకు ప్రత్యేక రైలు వివరాలు

**కాకినాడ, డిసెంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** 1. రైలు నెం. 07133 : కాచిగూడ నుంచి కొట్టాయం – డిసెంబర్ 5, 12, 19 & 26 తేదీల్లో. 2. రైలు నెం. 07134 : కొట్టాయం నుంచి కాచిగూడ – డిసెంబర్ 6, 13, 20 & 27 తేదీల్లో. 3. రైలు నెం.07135 : హైదరాబాద్ నుంచి కొట్టాయం – డిసెంబర్ 3, 10, 17, 24 & 31 తేదీల్లో. 4. రైలు నెం.07136 : కొట్టాయం – హైదరాబాద్ – డిసెంబర్ 4, 11, 18 & 25, జనవరి 1వ తేదీలో. శబరిమల ప్రయాణికుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి విశాఖపట్నం–కొల్లాం, శ్రీకాకుళం రోడ్ – కొల్లాం మధ్య 44 శబరిమల ప్రత్యేక రైళ్లు సౌత్ సెంట్రల్ రైల్వే నడుపుతోంది. 1. 08539– విశాఖపట్నం నుంచి కొల్లాం – 04.12.2024 నుంచి 26.02.2025 వరకు ప్రతి బుధవారం. 2. 08540–కొల్లాం నుంచి విశాఖపట్నం – 05.12.2024 నుంచి 27.02.2025 వరకు ప్రతి గురువారం. 3. 08553–శ్రీకాకుళం రోడ్డు నుంచి కొల్లాం – 01.12.2024 నుంచి 26.01.2025 వరకు ప్రతి ఆదివారం. 4. 08554–కొల్లాం నుంచి శ్రీకాకుళం రోడ్డు – 02.12.2024 నుంచి 27.01.2025 వరకు ప్రతి సోమవారం.

# ప్రభుత్వం పై పోరుబాట : వైఎస్ జగన్

**ఒకటి తరువాయి** మద్దతు ధర దక్కకపోవడం, ఫీజు రీయింబర్స్మెంట్ అంశాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని చెప్పారు. నియోజకవర్గాల్లో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో కలిసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమస్యలపై ఉద్యమ బాట పట్టే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ నెల 11న ధాన్యం సేకరణ, రైతుల సమస్యలపై కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నా మని తెలిపారు. 27న విద్యుత్ ఛార్జీల బాదుడే బాదుడు కార్యక్రమానికి నిరసనగా జిల్లాల్లో విద్యుత్శాఖ ఎస్ఇ కార్యాలయాలతోపాటు, సిఎమ్డి కార్యాలయాల వద్ద వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం చేయబోతున్నట్లు చెప్పారు. జనవరి 3న అన్ని జిల్లాల కలెక్టరేట్లలో ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన రూ.3,900 కోట్లు చెల్లించాలని కోరుతూ కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి తరువాత తాను 'జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో జిల్లాల పర్యటన కార్య క్రమం ఉంటుందన్నారు. ప్రతి బుధవారం, గురు వారం పార్లమెంట్ నియోజకవర్గాల వారీ కార్య కర్తలతో సమావేశమవుతానని చెప్పారు. ఈలోపు జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల నియా మకాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్తకూ ఫేస్బుక్, ఎక్స్, యూట్యూబ్ ఖాతాలు ఉండాలని ఆదేశించారు. జరుగుతున్న అన్యా యాన్ని ప్రతి కార్యకర్త ప్రశ్నించాలని కోరారు.

# పక్కగా రెవెన్యూ సదస్సులు



**గూడెం కొత్త వీధి మండల ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా డిసెంబర్ 4 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో భూ వివాదా సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరిస్తామని తహాశీల్దార్ టి.రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 135 రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించామని అన్నారు.రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారం చేపడుతామన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణ కోసం గ్రామ రెవెన్యూ అధికారులకు,గ్రామ సర్వేయర్లకు దిశా నిర్దేశం చేసామన్నారు. ఆర్వోఆర్,అడంగల్,,1బి,ప్రభుత్వ భూముల రిజిస్టర్ లాంటి సమాచారాన్ని సదస్సుకు ముందే సిద్ధం చేసుకోవాలని సూచించారు. 33 రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా భూ వివాదాల పరిష్కారం చేపడుతామన్నారు.ఈ మేరకు రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకటించామని తెలిపారు.మండలంలో మొదటగా దేవరాపల్లి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి శ్రీకారం చుడతామని తహాశీల్దార్ చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో అర్జీలు స్వీకరించి రసీదులు ఇచ్చి వెంటనే భూ వివాదాల పరిష్కారాలు కొలిక్కి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తహాశీల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహాశీల్దార్ దుమ్మతి సత్యనారాయణ, ఆర్ ఐ మహదేవ్,మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ హైస్కూల్లో మహిళ ఎవర్నెస్ పోగ్రం మరియు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు




**కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం సోమవారం నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 4 :** సోమవరం గ్రామం లో జడ్పీహెచ్ హైస్కూల్లో మహిళా ఎవేర్నెస్ ప్రోగ్రాం మరియు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎస్సై సతీష్, జగ్గంపేట CI YRK మరియు హెచ్ ఎం కాంతారావు ,విద్యా కమిటీ చైర్మన్ సత్యనారాయణ ,టీచర్స్ శంకర్ ,రాంబాబు సుబ్రహ్మణ్యం, గౌరీ దేవి , పి శ్రీనివాస్ గార్లు, మహిళా పోలీస్ పుష్ప గారు పాల్గొన్నారు. సైబర్ నేరాల గురించి ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాగే ఆన్లైన్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని దొంగతనాలు నివారణ చర్యల గురించి , వివిధ రకాల చీటింగ్ ల గురించి తెలియజేయటం జరిగినది. విద్యార్థులు ఈవ్ టీజింగ్ పాల్పడరాదని , మత్తు పదార్థాలు మరియు పానీయాలకు దూరంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. అలాగే కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారు వివిధ సైబర్ నేరాల గురించి ఇచ్చిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా వేసి చూపించడం జరిగింది.

# వేములపాడు బాదితులను పరామర్శించిన సిపిఐ నాయకులు



**అనంతపురం టౌన్ ( నిజం చెపుతాం ప్రతినిధి నాగేంద్ర ) డిసెంబర్ 4 :** అనంతపురం జిల్లా యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో సోమవారం జరిగిన దాడిలో గాయపడిన పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని బుధ వారం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట రాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, తాడిపత్రి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణం ఉన్న గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో రోడ్డు విస్తరణలో శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు ఏవి ?




**అనంతపురం టౌన్ ( నిజం చెబుతాం ప్రతినిధి నాగేంద్ర ) డిసెంబర్ 4 :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా చెక్కభజన రంగస్థలం చిన్నమ్మ కథలు ఉరుములు డప్పు కళాకారులకు అన్ని అర్హతలు ఉన్న కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలంటే ప్రభుత్వ అధికారులకు కష్టమైన పని అని శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుల్లా యప్ప ఆవేదన చెందారు గత వైసీపీ ప్రభుత్వంలో కళాకారులకు పెన్షన్లు గానీ గుర్తింపు కార్డులు గాని లేవని ఇప్పుడు వచ్చిన కూటమి ప్రభుత్వం కళాకారులకు పై దయ చూపిస్తాదని కళాకారుల మదిలోఆశ మొలకెత్తిందని కానీ కొంతమంది నాయకులు అధికారం అడ్డుపెట్టుకొని ఏ అర్హత లేని కళాకారులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు ఇప్పిస్తూ వాళ్లతో డబ్బులు రాబట్టుకొని అసలైన కళాకారుల కడుపులో కొడుతున్నారని ఆయన ఆవేదన చెందారు గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందని కళాకారులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయం జరుగుతుందని ఆశ పడుతున్న తరుణంలో రాబందుల్లా కళాకారులపై విషం చిమ్ముతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు జిల్లా కలెక్టర్ గారిని డిపిఆర్ఓ గారిని మండల తాసిల్దార్ వెల్ఫేర్ అసిస్టెంట్ గారికి ఒకటే కోరుతున్నాం కలల పైన కాలనీ నమ్ముకుని జీవిస్తున్న కళాకారులకు న్యాయం చేయండి ఏ అర్హత లేని కళాకారులకు గుర్తింపు కార్డులను పెన్షన్లు గానీ ఇచ్చి అసలైన కళాకారులకు అన్యాయం చేయొద్దని సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అలాగే గత టిడిపి ప్రభుత్వంలో గ్రామదర్శిని జన్మభూమి కార్యక్రమాలకు సంబంధించిన పాత బకాయిలు విడుదల చేయాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు అలాగే కూటమి ప్రభుత్వము కళాకారులను గుర్తించి అర్హులైన కళాకారులందరికి పెన్షన్లు గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి పక్కా ఇల్లు నిర్మించి 90% సబ్సిడీ లోన్లు మంజూరు చేయవలసిందిగా ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామ చట్టబద్ధన కళాకారుల అభివృద్ధి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున డప్పు కళాకారుల సంఘం నాయకుడు కొండూరు పెద్దన్న పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాల్లో తమపై దుష్ప్రచారం చేసి పొట్ట కొట్టొద్దు..లారీ యాజమానుల నిరసన




**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) డిసెంబర్ 4 :** సామాజిక మాధ్యమాలో తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదని అలా చేసి తమ బతుకులు, పొట్టలు కొట్టవద్దని లారీ ఓనర్స్ అసోసియేషన్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. మాధ్యమాల్లో తమను ఒక మాఫియాగా చిత్రీకరిస్తూ చేసిన ప్రసంగం తమను ఎంతగానో బాధించిందంటూ లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కాకినాడ సంజయ్ నగర్లో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఈ నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శీనువాస రావు, కార్యదర్శి అల్లంరాజు, కోశాధికారి గణేశుల వాసుల ఆధ్వర్యంలో లారీ యజమానులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే లారీలను రానివ్వకుండా అడ్డుపడి ఒక మాఫియా కేంద్రంగా మార్చారని చెప్పడం తగదంటూ వారు పేర్కొన్నారు. తమ పిల్లలు పెరిగి అనేక చోట్ల స్థిరపడ్డారని కాకినాడ పోర్టులో లారీ యజమానులు మాఫియాగా తయారయ్యారంటూ చెప్పడం ఏమిటంటూ వారు అడుగుతుండడంతో తమకు బాధగా అనిపించిందన్నారు. ప్రస్తుతం లారీల నిర్వహణ చాలా భారంగా మారిందని ఒక లారీపై సుమారు నాలుగు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని వారికి వారిని మాఫియా కుటుంబంగా చిత్రీకరించడం తగదన్నారు. 1961 నుండి ఈ అసోసియేషన్ నిర్వహిస్తున్నామని నాటి నుంచి నేటి వరకు పోర్టుకి లారీ యజమానులుగా ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చామని వారు చెప్పారు. కరోనా సమయంలో తమ అసోసియేషన్ ద్వారా డ్రైవర్ల కుటుంబాలకు నిత్యవసర సరుకులు ప్రభుత్వంనకు పది లక్షల రూపాయల సహాయాన్ని అందించినట్లు వారు గుర్తు చేశారు. కరోనా సమయంలో తమ లారీ డ్రైవర్లు ప్రాణాలు తెగించి ప్రజలకు అవసరమైన నిత్య అవసరాలను చర్చిలో ప్రధానం పాత్ర పోషించారని చెప్పారు. తమపై చేస్తున్న దుష్ప్రచారంలో ఎటువంటి నిజం లేదని దీనిపై మీరు నిజనిర్ధారణ చేసుకోవాలని సూచించారు. తమపై మాధ్యమాల్లో చేస్తున్న దుష్ప్రచారం వల్ల చులకన భావం ఏర్పడి మా బ్రతుకు తెరువులు కోల్పోయే అవకాశం ఉందని అందువల్ల దుష్ప్రచారం మానుకోవాలని దాసరి శ్రీనువాస రావు, అల్లం రాజు, గణేశుల వాసులు వేడుకున్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయ ట్రస్టుకు లక్ష రూపాయలు విరాళం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ( ద్రాక్షారామ ) డిసెంబర్ 4..( నిజం న్యూస్ ):** ప్రముఖ పుణ్యక్షేత్రం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబందించిన నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామానికి చెందిన ముప్పనపల్లి రామతులసి లక్ష రూపాయలు ను విరాళం ఇవ్వాలని సంకల్పించారు. ఈ సందర్బంగా లక్ష రూపాయలను చెక్ రూపంలో దాత కుమారుడు,జనసేన నాయకుడు ముప్పనపల్లి గణేష్ ఆలయ కార్యనిర్వాహణాధికారి, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని బుధవారం అందజేసారు. ఈ సందర్బంగా గణేష్ మాట్లాడుతూ.. తన తల్లి అభీష్టం మేరకు స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కు లక్ష రూపాయలు విరాళంగా ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దాతను పలువురు ప్రముఖులు అభినందించారు .

# ఆనందభారతి అపారిశుద్ధ్యం తొలగించాలి.. క్రీడామైదానంగా అభివృద్ధి చేయాలి : పౌర సంక్షేమ సంఘం



**కాకినాడ, డిసెంబర్ 4 ( నిజం ప్రతినిధి ) :** కాకినాడ సినిమారోడ్ ను ఆనుకుని వున్న ఆనంద భారతి ఆవరణ అపారిశుద్ధ్యంతో అనారోగ్యకరంగా వుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఎండు చెత్తలు తరలించాల్సిన పారిశుద్ధ్య వ్యర్థాలు తాగి పడేసిన మద్యం సీసాలు అంటించిన చెత్త వృథా వ్యర్థాలు ప్లాస్టిక్ తుక్కు పేరకు పోయిఉన్నాయన్నారు. వేదిక పై కప్పు పూర్తిగా పాడయ్యింద న్నారు. ఆవరణ యావత్తూ బల్ల పరుపుగా లేకుండా గోతులతో వ్యర్థాలతో నిండి వుందన్నారు. జిమ్ పరికరాలు వున్న చోట పారిశుద్ధ్య నిర్వహణ కరువ య్యిందన్నారు. పశువులు దొడ్డిగా తయారయ్యిందన్నారు. బయటి అపరిచిత వ్యక్తుల ప్రవేశంతో అసాంఘిక శక్తులకు షెల్టర్ గా తయారవు తున్న దుస్థితి వుందన్నారు. పచ్చదనంతో పర్యావరణం మేలు చేసే వృక్షాలు లేవన్నారు. నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ప్రత్యేక శ్రద్ధ వహించి ఆనంద భారతి ఆవరణను పూర్తి స్థాయిగా పరిశుభ్రం చేయించాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారు లు ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు ఫ్లడ్ లైట్లు వేయించి వెలు తురులో క్రీడామైదానం కళ కళ లాడే పచ్చదనం పెంపు కోసం ప్రహరీ పొడవునా వేప మొక్కలు నాటించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫుట్ బాల్ వాలీ బాల్ షెటిల్ కోర్టులు ఏర్పాటు చేయించి క్రీడా మైదానం గా వాకింగ్ నిర్వహణకు వీలుగా ఆనంద భారతి మైదానాన్ని అభివృద్ధి చేసే చర్యలు ప్రత్యేక అధికారి వహించాలని కోరారు. మైదానం వద్ద పర్యావరణానికి హని చేసే కోనోకార్పస్ చెట్లు తొలగించాలన్నారు. సినిమారోడ్ లో 3 రామయ్య వీధిలో 1 వెంకటరత్నపురం వైపు 1 మొత్తంగా 5. గేట్లు తెరిచి వుండడం వలన వాచ్ మెన్ నిర్వహణ లేకపోవడం వలన రక్షణ లేకుండా తయారయ్యిందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు ఇవ్వడం వలన గతంలో కోటి రూపాయలు వెచ్చించిన అభివృద్ధి యావత్తూ నిర్వీర్యం అయ్యిందన్నారు. వర్షాలలో నీరు భారీగా నిలిచిపోతున్న అవస్థ వుందన్నారు. మట్టి గ్రావెల్ తో మైదానాన్ని ఎత్తు చేయించి నలు వైపులా వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి పిల్లలకు క్రీడా పరికరాల ఏర్పాటు కల్పించి పచ్చదనం విద్యుత్ వెలుగులు నిర్వహణ కలిగిన టాయిలెట్స్ సౌకర్యం నిరంతర త్రాగునీరు వసతి వేచివుండే షెల్టర్ నిర్మాణం సి సి కెమెరాలు నిఘా ఏర్పాటు చేసే పనులు చేపట్టాలన్నారు. వేదిక పై కప్పు ఆనుకుని వున్న గదులు పునరు ద్ధరణ చేయించి క్రీడా మైదానంగా సాంస్కృ తిక వేదికగా తీర్చిదిద్దే ప్రణాళికను సిటీ ఎమ్మెల్యే అమలు చేయించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు విజ్ఞప్తి చేసారు.

# ఎన్టీఆర్ స్కాలర్షిప్ ను సద్వినియోగం చేసుకోవాలి : ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ రామారావు



**అనంతపురం టౌన్ ( నిజం ప్రతినిధి నాగేంద్ర ) డిసెంబర్ 4 :** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను రానన్న ఇంటర్మీడియట్ కోసం ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా స్కాలర్షిప్ అందించేందుకు పరీక్షలు నిర్వహించినట్లు విద్యాసంస్థల డీన్ రామారావు అన్నారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరిగానే తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు ఈనెల 8వ తేదీ స్కాలర్షిప్ కోసం రాత పరీక్ష నిర్వహిసామన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థునులు ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం కోసం ప్రతి నెల వారికి స్కాలర్షిప్ రూపంలో ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులు మొదటి పది ర్యాంకు విద్యార్థినీలను గుర్తించి రెండు సంవత్సరాలకు గాను ప్రతినెల 5000 రూపాయలు అదేవిధంగా రెండవ ర్యాంకు సాధించిన 15 మందిని గుర్తించి ప్రతి నెల 3000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్వి రమణ రావు మరియు చిన్ని కృష్ణారెడ్డి (ఎన్టీఆర్ విద్యాసంస్థల పి.ఆర్.ఓ)పాల్గొన్నారు ఈనెల 8న మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ సమీపంలో గల గండిపేట ఎన్టీఆర్ కుటీరంలో ఉంటుందని ఈ అవకాశాన్ని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలను ఉపయోగించుకోవాలని అన్నారు. తేదీ 8-12-24( ఆదివారం), సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం12 వరకు అడ్రస్ ఎన్టీఆర్ జూనియర్ మరియు డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్,చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్, హిమాయత్ నగర్ విలేజ్, మొయినాబాద్ మండలం, రంగారెడ్డి డిస్టిక్ హైదరాబాద్.500075. ఫోన్ : 9908551643,7660002627, డాక్టర్ ఎం.వి.రామారావు అకాడమిక్ డీన్.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులతో సమావేశం



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) డిసెంబర్ 4 :** ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక సంబంధించి బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 5, గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయు ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 8:00గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 16, 737 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారని ఇందుకు 116 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. మంగళవారం సాయంత్రంతో అభ్యర్థులు ప్రచారం చేసుకోవడం ముగిసిందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నేడు ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ ప్రారంభమైయిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం కాకినాడ జేఎన్టీయూ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి, భద్రపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలో నిలిచిన ఐదుగురు అభ్యర్థులకు ఇప్పటికే గుర్తింపు కార్డులు అందించమన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9న జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు 7వ తేదీలోపు సమర్పించాలని ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు సూచించారు. సమావేశంలో అభ్యర్థులు గంధం నారాయణరావు, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంకటలక్ష్మి, బోర్రా గోపి మూర్తి తరఫున సాధారణ ఏజెంట్ పలివెల వీరబాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డీడీ డీ.నాగార్జున, కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో దుచ్చర పాలెం ఆశా కార్యకర్త మృతి



**గూడెం కొత్త వీధి మండల ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా డిసెంబర్ 4 :** మండలంలోని రింతాడ పంచాయతీ దుచ్చరపాలెం గ్రామానికి చెందిన సాగిన లక్ష్మి ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ మూడు నెలలుగా అనారోగ్యం తో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున ఆమె తుది శ్వాస విడిచారు.దీంతో గ్రామంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహించిన తీరుని స్మరిస్తూ గ్రామస్తులు దుఃఖ పరియంత మయ్యారు.జీ.కే వీధి మండల ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది ఆమె పార్థీవదయానికి నివాళులర్పించారు.

# ప్రతి ధాన్యం గింజా కొంటాం : మంత్రి నాదెండ్ల మనోహర్

**చల్లపల్లి (కృష్ణా జిల్లా) ( నిజం న్యూస్ ) :** రైతుల అధైర్యపడొద్దని, ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు హామీ ఇచ్చారు. ఫెంగల్ తుపాను ప్రభావంతో కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలో తడిసిన వరి ధాన్యాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ చివరి గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సేవా కేంద్రంలో తేమ శాతానికి, రైస్ మిల్లర్ల వద్ద తేమ శాతానికి వ్యత్యాసం ఉంటుందని తెలిపారు. రైతు సేవా కేంద్రంలో ఇచ్చిన తేమ శాతమే ప్రామాణికమని, మిల్లర్లు ఇబ్బంది పెడితే తెలియజేయాలని, వారిని బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లోపే ప్రభుత్వం నుండి రైతు ఖాతాలో డబ్బులు జమ చేసే ప్రక్రియ జరుగుతోందన్నారు. 30 నుండి 40 రోజుల్లో జరగాల్సిన ప్రక్రియ మూడు రోజుల్లో జరగడంతో సంచులు, ట్రాన్స్‌పోర్ట్, మద్దతు ధర, నెంబర్ల విషయాల్లో కొంత ఇబ్బందులు జరిగాయని, వాటన్నిటిని సరిచేస్తామని చెప్పారు. అనంతరం మాజేరులో జాతీయ రహదారిపై రైతులు ఆరబెట్టుకున్న ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు.

# ఘనంగా గంటసాల జయంతి వేడుక



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 4 : కీర్తి శేషులు గంటసాల వెంకటేశ్వరరావు జయంతి ని బుధవారం స్థానిక బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయం ఎదుట గల ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకల్లో రూరల్



ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ ), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణ రావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ఘంటసాల పాడిన పాటలు ఆయన పాడిన నమో వెంకటేశ అనే పాట ఎప్పటికీ స్థిర స్థాయిగా ఉంటుందని అలాగే ఆయన ప్రాంతాల గురించి వారి భావోద్వేగాలపై పాడిన పాటలు వచ్చే తరానికి కి కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు అలాగే ఘంటసాల కోడలు కృష్ణ కుమారి, వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కన్న తండ్రినే మరిచిపోతున్న ఈరోజు ల్లో ఘంటసాల ను గుర్తుంచుకొని ఆయన జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు కళా పరిషత్ అధ్యక్షుడు వంవన దయానంద బాబు వారి సహ చరుల్ని అభినందించారు, ఈ జయంతి వేడుకల్లో,కర్రి బామిరెడ్డి, కర్రి అత్యుత రామిరెడ్డి, గ్రంధి రాజా, బడుగు బాబి, ఉంగరాల వెంకటేశ్వరరావు, జంక్షన్ బాబ్జి, సిరంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్ లో గల జిల్లా క్రీడా మైదానంలో నారాయణ స్కూల్స్ కాకినాడ జోన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 4 : కాకినాడ ఎన్.ఎఫ్. సి.ఎల్.రోడ్లో గల జిల్లా క్రీడామండలి మైదానంలో నారాయణ స్కూల్స్ కాకినాడ జోన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి నారాయణ స్కూల్స్ ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు అధ్యక్షత వహించి నారాయణ స్కూల్స్ జెండాను, జాతీయ జెండాను ఎగురవేసారు. స్కూల్ విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిధులు , నారాయణ ఇ ఛాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ అర్చన , జోనల్ కో ఆర్డినేటర్ రామ తులసి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు క్రీడా జ్యోతిని తీసుకురాగా క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు., పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞను చేయించారు. ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి రంగురంగుల బెలూన్స్ ను గాలిలోకి విడిచి పెట్టారు. ఈసందర్భంగా ముఖ్య అతిధి రాఘవేంద్రరావు మాట్లాడుతూ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించేందుకు పోటీపడే నారాయణ విద్యాసంస్థలు చిన్నారులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక పోటీలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు హూప్ పాసింగ్ విత్ కోన్, కోన్ అప్ అండ్ డౌన్ రిలే, క్రాస్ ది రివర్ ,పాసింగ్ ద బాల్ ,డార్జ్ బాల్ ,హడిల్స్ రేస్ పోటీలు నిర్వహించారు.పోటీలలో విజేతలకు ఎ.జి.ఎం. రాఘవేంద్రరావు ,అతిధులు బహుమతులు అందజేసారు. ఈకార్యక్రమంలో నారాయణ స్కూల్స్ జోనల్ కో-ఆర్డినేటర్స్ రామ తులసి, సఫూర, ప్రియ ,నారాయణ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ షర్మిల, కవిత, రవికిషోర్, , క్లస్టర్ ప్రిన్సిపల్ చక్రధర్,కాకినాడ జోన్ నారాయణ స్కూల్స్ పి.ఇ.టి.లు ,స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# కళలు, సాంస్కృతిక వైభవం పునరుద్ధరణకు చర్యలు : మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ ( నిజం న్యూస్ ) : కళలు, సాంస్కృతిక వైభవం పునరుద్ధరణే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో ఎపి నాటక అకాడమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకష్ణ ప్రమాణ స్వీకారోత్సవం, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల విగ్రహానికి మంత్రి కందులు దుర్గేష్, గుమ్మడి గోపాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుమ్మడి గోపాలకృష్ణతో మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కందుల మాట్లాడుతూ నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేరని గుర్తు చేశారు. తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. తెలుగు సంస్కతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలి ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన గుమ్మడి అభినందనీయులని కొనియాడారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుమ్మడి గోపాలకష్ణ మాట్లాడుతూ పూర్వం పొలం పనులు ముగిసిన తర్వాత పంట విరామ కాలంలో ప్రజలందరూ ఆటలు, పాటలు, నాటకాలతో కాలక్షేపం చేసేవారని గుర్తు చేశారు. మళ్లీ నాటక రంగానికి అంతటి పూర్వ వైభవం తేవడానికి కషి చేస్తానన్నారు. కళలను ప్రోత్సహించేందుకు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, దీంతోపాటు వారానికి కనీసం ఒక నాటకం ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత, సంస్కతి సమితి చైర్మన్ తేజశ్వీలు పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసం హమాలి కూలీల ఉపాధిపై వేటు తగదు

## - రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అన్ని కంపెనీలు, రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించాలి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్



కాకినాడ, డిసెంబర్ 4 ( నిజం ప్రతినిధి ) : కాకినాడ పోర్ట్ లో నిత్యం అనేక వేల మంది హమాలీ కూలీలు ఉపాధి పొందే వారని, ప్రస్తుతం హమాలి కూలీలకు ఉపాధి కరువైందని, రాజకీయ ఉనికి కోసం హమాలీ కూలీలు పై వేటు తగదని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ లో నిత్యం ఎగుమతులు దిగుమతులు జరుగుతూ ఉంటాయని, పోర్టును నమ్ముకుని అనేక వేలమంది హమాలి కూలీలు ఆధారపడి జీవిస్తున్నారని, కాకినాడ పోర్టు నుండి బియ్యం ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేయడానికి కాకినాడలో అనేక కంపెనీలు ఉన్నాయని, ఇతర దేశాలకు బియ్యం ఎక్స్పోర్ట్ పై కస్టమ్స్ అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, అధికారులు పర్మిషన్ లేకుండా ఒక్క బస్తా కూడా ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ జరగదని, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరిగితే ఆ బాధ్యత అధికారులు దేనిని వారిని సస్పెండ్ చేయాలని ఆయన అన్నారు. కాకినాడలో ఉన్న హమాలీ కూలీలు పగలువూట మాత్రవే ఎగుమతులు దిగుమతులు పనులు చేస్తూ ఉంటారని, రాత్రి సమయంలో బియ్యం ఎక్స్పోర్ట్ చేస్తున్న కంపెనీలపై తక్షణమే తనిఖీలు నిర్వహించాలిని, స్థానికులకే మొదట ప్రాధాన్యత కల్పించి హమాలీలకు ఉపాధి భరోసా కల్పించాలని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడ జిల్లాలో ప్రముఖ వ్యాపారవేత్తలు పేరుగాంచిన రైస్ బ్రాండ్ గల కంపెనీలు పిడిఎస్ బియ్యం కొంటున్నారని, ఆయా కంపెనీలపై తనిఖీలు చేయడానికి అధికారులు సాహసించడం లేదని, ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, ప్రభుత్వం మంజూరు చేస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాన్ని అడ్డుకోవాలని, రేషన్ బియ్యం కొంటున్న అన్ని కంపెనీలపై, పేరుగాంచిన ప్రముఖ వ్యాపారవేత్తల రైస్ మిల్లులపై తనిఖీలు నిర్వహించాలని, దళారీ వ్యవస్థ స్థలను రూపుమాపాలని అప్పుడే అక్రమ రవాణాన్ని అడ్డుకోవచ్చని, తనిఖీల పేరుతో పత్రికలు, ప్రచార ఆర్భాటాల కన్నా ఆచరణ జరగాలని, కాకినాడ పోర్టుతో సహా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అన్ని పోర్టులలో తనిఖీలు నిర్వహించాలని, ప్రసాద్ డిమాండ్ చేశారు.

# అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం : షర్మిల

### ఒకటి తరువాయి

అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అయిందని మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు. "రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

### వీళ్లిద్దరికీ తేడా ఏంటీ ?

అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారం పక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే%ొ%ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు, పచ్చ కామెర్లు కమ్మినోడికి లోకం అంతా పచ్చగా ఉంటుంది, బొత్స తీరు కూడా ఇలానే ఉంది, నాతో వాళ్లకు పర్సనల్ ఇష్యూ లు ఉన్నాయని అనేది వాళ్ళ భావన, అందుకే నేను మాట్లాడేది కూడా పర్సనల్ అనుకుంటున్నారు, "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు. మీరు మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు. రుషికొండను లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించాను. 1750 కోట్ల ముడుపులు గురించి అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది. గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా?"దీనికి వైసీపీ నేతల సమాధానం చెప్పాలి. సెకీ ఒప్పందాల పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని, ప్రభుత్వం, నేతల వైఫల్యాలను ఎత్తి చూపడం తన విధి అని, ఇది కూడా పర్సనల్ అని అంటే%ొ% ఎలా ? అని షర్మిల వ్యాఖ్యానించారు.

# రోడ్డుకు అడ్డంగా..ట్రాఫిక్ కు కష్టంగా..పశువులతో పొంచివున్న ముప్పు

కాకినాడ, డిసెంబర్ 4 ( నిజం ప్రతినిధి ) : కాకినాడ నగరంలోని పలు రహదారులపై పశువులు తిష్ట వేయడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతుంది. కాకినాడ సిద్ధార్థ నగర్, పాత బస్టాండ్ కూడలి వద్ద ప్రధాన రహదారులపై పశువులు తిష్ట వేశాయి. కూడళ్ళ కావడంతో ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. పశువులతో ఎప్పుడూ ఏ ఏ ప్రమాదం బారిన పడతామోనని భయపడుతున్నారు. వెంకట నగర్, పాత బస్టాండ్ కూడలి, పెద్ద మార్కెట్, సినిమా రోడ్డు, మెయిన్ రోడ్డు బాలాజీ చెరువు తదితర కూడళ్లు వద్ద ఈ సమస్య ఎక్కువ కాగా.. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడటంతో పాటు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అటుగా నడిచి వెళ్లే నగరవాసులపై పశువులు దాడికి పాల్పడుతున్నాయి. అలాగే రోడ్లపై సైకిళ్లు, తోపుడు బళ్ళు తదితరచోట్ల పళ్ళు, కూరగాయల వ్యాపారులు చేసుకునే వారు సైతం ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బందెల దొడ్డి ఉన్నా నిష్ఫలమే : నగరంలో ప్రధాన రహదారులపై సంచరిస్తూ ట్రాఫిక్ ప్రజలకు ఇబ్బందులు కలిగించే పశువులను తరలించేందుకు ప్రత్యేకంగా బందెల దొడ్డును ఏర్పాటు చేశారు. రోడ్లపై తిరిగే గోవులను అక్కడకి తరలించి, వాటి యజమానులకు అపరాధ రుసుం విధిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా సమస్య తీరకపోవడంతో ఆ ఏర్పాటు నిష్ఫలమైంది. నగర పాలక సంస్థ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి పశువులు రహదారిపైకి రాకుండా నియంతించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారి ఏమన్నారంటే.. దీనిపై నగర పాలక సంస్థ ఎంహెచ్ఓ డా. పృధ్విచరణ్ ని వివరణ కోరగా ఇప్పటికే పశువుల యజమానులకు నోటీసులు అందించి జరిమానా విధిస్తున్నామన్నారు. ఇకపై రోడ్డుపై పశువులు సంచరించకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 3 న నగరంలో ఓ ఎద్దు స్వైరవిహారం చేసింది. భానుగుడి కూడలి నుంచి జగనాథపురం వంతెన వరకు పరుగులు తీస్తూ దారి పొడవునా నలుగురిపై దాడి చేయగా వారు గాయాల పాలయ్యారు. మిగిలిన వారంతా భయభ్రాంతులకు గురయ్యారు, గతంలో సైతం అనేకమంది పై పశువులు దాడి చేసిన ఘటనలో పలువురు జి జి హెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనలు చోటుచేసుకున్నాయి. గత మే నెలలో ఓ వృద్ధుడు కాకినాడ వన్ టౌన్ వెనక వీధిలో నడిచి వెళుతుండగా ఒక్కసారిగా ఆంబోతు కొమ్మలతో విసిరింది దాంతో ఆయన పక్కనే ఉన్న కాలువలు పడిపోయాడు. తలకు తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం జి జి హెచ్ కు తరలించారు, చికిత్స పొందుతూ మృతి చెందాడు.





EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888